# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం | 24 | జూన్ | 2025 | పేజీలు: 5




5

## క్రీడల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే పాయల శంకర్




## కోట్లు విలువచేసే సైబర్ నేరం భగ్నం

అంతః రాష్ట్ర ఘరానా సైబర్ నేరగాళ్లలోని ఇద్దరు ముఠా సభ్యుల అరెస్ట్

వర్క్ ఫ్రం హెూం అంటూ అమా యకులను బురిడీ కొట్టిస్తున్న సైబర్ నేరగాళ్లు

పధాన నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక చర్యలు

250 మంది గ్రూప్ సభ్యులతో నేరానికి పాల్పడుతున్న ముఠా

ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి నిందితులను మధ్యప్రదేశ్‌లో పట్టుకున్న జిల్లా పోలీసులు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

5

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

ప్రజావాణి కి 115 దరఖాస్తులు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 23, (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో ప్రజలు సమ ర్పించే దరఖా స్తులను పరిశీ లించి సత్వరమే పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భా గంగా కలెక్టరేట్ సమావేశ మం దిరంలో వివిధ ప్రాంతాల నుం డి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి కొన్ని సమ స్యలకు అక్కడికక్కడే జిల్లా క లెక్టర్ రాజర్షి షా పరిష్కరించా రు. ఈ సందర్భంగా ఇటీవలే ప్రజావాణి లో తన భూ సమ స్య పై దరఖాస్తు సమర్పించిన జాదవ్ ఉపేందర్ సాత్నాల మండలం తోయగూడ శివారు లో ఉన్న తమ భూమిని క బ్జా చేశారని కలెక్టర్‌కు

..మిగతా 2లో




## నైపుణ్య అభివృద్ధికి డ్యూటీ మీట్‌లు దోహదపడతాయి



2



5

## త్వరితగతిన గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రజావాణి లో 215 దరఖాస్తులు
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)...



విన్న వించగా 3 ఎకరాల తమ భూమిని భూ భారతి రైతు సదస్సులో ఇప్పించినందున సదరు అ ర్జీదారు కలెక్టర్ ను సన్మానిం చారు. మరొ క దరఖాస్తుదారుడు సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకోగా సమస్య ను పరిష్కరిస్తూ యుడిఐడి కార్డ్, సదరం సర్టిఫికెట్‌ను ప్ర జావాణిలో సదరు అర్జీదారు నికి అందించారు. ఈ సంద ర్భంగా ఆయా శాఖలకు సం బంధించి వివిధ రకాల 115 దరఖాస్తులను సం బంధిత అధికారులకు అప్పగిస్తూ దరఖా స్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ సోనాలి చాబ్ర, ఆయా శాఖల జిల్లా అధికారులు, కలె క్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం జాయింట్ సెక్రటరీగా ఎమ్మాజీ సంతోష్




**కాగజ్ నగర్ రూరల్, జూన్ 23 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం జాయింట్ సెక్ర టరీగా కొమరం భీం జిల్లా కాగజ్‌నగర్ కు చెందిన ఎమ్మాజీ సంతోష్‌ను నియమిస్తున్నట్టు రాష్ట్ర అధ్య క్షులు కొండ దేవయ్య తెలిపారు. ఈ సందర్భంగా హైదరా బాదులో ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్య వర్గంలో చోటు కల్పించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కరెంట్ కోతల ప్రభుత్వం

**సిర్పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**దవాఖానలో నిత్యం కరెంట్ కోతలపై అసహనం**



**సిర్పూర్(టి) , జూన్23 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ సిర్పూర్ మండల కన్వీనర్ అస్లాం జ్వరంతోబాధపడుతు సిర్పూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుసుకొని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించడానికి వెళ్లగా ఆసుపత్రిలో కరెంట్ లేదు. అక్కడి పేషెంట్లను అడుగగా రోజూ ఇలాగే కరెంట్ పోతుందని తెలపడంతో, అక్కడే ఉన్న డాక్టర్ను కలిసి జనరేటర్ సౌకర్యం కల్పించి, అదేవిధంగా రోగులకు పౌష్టిక ఆహారం అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అసౌకర్యం కలగకుండా చూడాలని, అధికారులతో మాట్లాడి కరెంట్ కోతలు లేకుండా చూడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో కరెంట్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో ఎవ్వరికీ తెలియడం లేదన్నారు. గతంలో బిఆర్ఎస్ పాలనలో 24 గంటల కరెంట్ ఉండేదని గుర్తు చేశారు.

# నైపుణ్య అభివృద్ధికి డ్యూటీ మీట్‌లు దోహదపడతాయి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆరు అంశాలలో పోలీసు సిబ్బందికి పరీక్షలు**

**స్వయంగా ఫింగర్ ప్రింట్స్ తీసి సిబ్బందికి శిక్షణ అందించిన ఎస్పీ**

**రిబ్బన్ కట్ చేసి డ్యూటీ మీట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ**

**రాష్ట్రంలో రెండవసారి నిర్వ హిస్తున్న డ్యూటీ మీట్**

**రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలు కావాలి**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 23, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో రెండవసారి నిర్వహిస్తున్న పోలీసు డ్యూటీ మీట్ లోని జిల్లా స్థాయి డ్యూటీ మీ ట్ ను ఆదిలాబాద్ జిల్లా పోలీ సు హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూజిల్లా స్థాయిలో పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పనితనాన్ని మెరుగు పరిచేం దుకు, పెంపొందించేందుకు ఈ డ్యూటీ మీట్ దోహద పడు తుందని తెలిపారు. ఇలాంటి డ్యూటీ మీట్ లను సద్విని యోగం చేసుకొని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి డ్యూటీ మీట్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులను కైవసం చేసుకునే విధంగా కష్టపడి తమ ప్రతిభ ను కన బరచాలని సూచించా రు. ఈ డ్యూటీ మీట్ లో ము ఖ్యంగా నేర పరిశోధన, నేర స్థల పరిశోధన, వి ఐపి మూ మెంట్, యాంటి సబటెజ్ చెక్, డాగ్ స్క్వాడ్ యొక్క పనిత నం, ఫింగర్ ప్రింట్స్ పై పరిశోధ న, ఫింగర్ ప్రింట్స్ తీయు విధానం, బాంబు డిస్పోజల్ టీం యొక్క విధులు, కంప్యూటర్ పరిజ్ఞానం, నేరస్థలంలో ఫోటో గ్రఫీ, అవాంఛనీయ సంఘటనలు సంభవించినప్పుడు వీడి యోగ్రఫీ చేయు విధానం, వీడి యోగ్రఫీ ద్వారా నేరస్తులను క నుగొనే విధానం, లాంటి అంశాలలో రాత పరీక్ష మౌఖిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కన బరిచిన సిబ్బందిని జోనస్ పైకి ఎంపిక చేసి, వారు రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులను అందజేయడం జ రుగుతుందని తెలిపారు. ఈ పరీక్షలు కొన్ని అంశాలు ఇన్స్ పెక్టర్, సబ్ ఇన్స్ పెక్టర్ స్థాయి వారికి, మరి కొన్ని అంశాలు ఏ ఎస్ఐ, కానిస్టేబుల్ స్థాయి వారికి నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. ఇలాంటి డ్యూ టీ మీట్ లలో పాల్గొన్నప్పుడు తమకు ఉన్న నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని, ప్రస్తుత సమాజంలో నేరగాళ్లు ఉప యోగిస్తున్న నూతన పద్ధతు లను తెలుసుకోవచ్చని, నూత న చట్టాలపై అవగాహన పెం పొందించుకోవచ్చని, ట్రైనింగ్ లో వాస్తవానికి ఉన్న భేదాలను గమనించవచ్చని తెలిపారు. నే రం జరుగు పద్ధతులను పరి శో ధించే విధానాలను, వివరంగా అర్థం చేసుకొని తమ విధులకు ఉపయోగకరంగా మార్చుకోవా లని తెలిపారు. ఎలాంటి సందే హాలు ఉన్నా ఉన్నతాధికారు లు,అనుభవం ఉన్న అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాల ని సూచించారు. ఈ కార్యక్ర మంలో డిఎస్పి లు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, ఇన్స్పెక్టర్లు ప్రణయ్ కుమార్, జి.మొగిలి, ఏ వెంకటేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్ పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశే ఖర్, టి మురళి, ఎస్సైలు, ఫిం గర్ ప్రింట్, ఎన్ఐబి, డిసిఆర్బి, రిజర్వ్ సిబ్బంది, బిడిటీం, డా గ్ స్క్వాడ్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.





# నషాముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 23, (ప్రజా జ్యోతి):** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.మిషన్ పరివర్తన నిషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా లెవెల్ మీటింగ్ సోమవా రం కలెక్టరేట్ సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామ లాదే వి, ట్రైనీ కలెక్టర్ సోనాలి చాబ్ర లతో కలిసి సమావేశం నిర్వ హించి అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్ర వ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో ఈ నెల 20 వ తేదీ నుంచి 26 వరకు నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారం రోజుల పాటు చేపట్టే కార్యక్రమాల విజయవంతానికి చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఎవరు కూడా పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని హితవు పలికారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాల నిరో ధక కమిటీలను బలోపేతం చే సి అవి క్రియాశీలకంగా పని చే సేలా చూడాలన్నారు. రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల ని యంత్రణకు మరిన్ని కట్టుదిట్ట మైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు వద్ద స్థా నికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించా రు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మ క వీడియోను అన్ని స్కూళ్ళు, కాలేజీలలో ప్రదర్శించాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను జాగృతం చేయాలన్నారు. ఈ నెల 25 మాదకద్రవ్యాల నియంత్రణ అంశం పై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని అన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని గుర్తించి, ఆ వ్యసనం బారి నుండి బయటపడేలా వారిని డీఅడిక్షన్ కేంద్రాలలో చేర్పించి తగిన చికిత్స జరిపిస్తూ కౌన్సిలింగ్ ఇప్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్ట ర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సోనాలి, డి మిల్కా , సంబంధి త అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో మాత్రమే విశ్వాన్ని జయించగలరు






## డిసిపి భాస్కర్

**మందమర్రి , జూన్ 23 (ప్రజాజ్యోతి) :** మందమర్రి పట్టణ సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ అధ్వర్యంలో సోమవారం కస్తూరిబా, మెడల్ పాఠశాల, కళాశాల విద్యార్థులకు గంజాయి, గుట్కా, మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్ పాల్గొన్నారు. ముందుగా కస్తూరిబా కళాశాల లోని ప్రాంగణంలో పండ్ల మొక్కలు నాటి అప్పటికే విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం మోడల్ పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల పై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వాడకం పట్ల బంగారు భవిష్యత్తు నాశనం చేసుకున్న యువత, పలువురి కుటుంబాల వివరాలను ఎల్.ఈ.డి స్క్రీన్ పై వీడియో రూపంలో ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులు త్యాగం మరువలేనిదని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎండ వాననక కష్టపడి చదివిస్తున్నారని తమ పిల్లలు ఉన్నతర స్థానాలకు చేరుకోవాలని తల్లిదండ్రులు పస్తులు ఉంటారని అన్నారు. రోజులు విద్యార్థులు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో గడిపే సమయం కంటే పాఠశాలలో కళాశాలలో గురువులు స్నేహితులతో గడిపే సమయం ఎక్కువ అని అన్నారు. గురువుల సూచనలతో విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యం దిశగా ముందుకు వెళ్లాలని కోరారు. డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల చిరునామా తల్లిదండ్రులే అని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించిన అనంతరం వారే చిరునామాగా మారుతారని అన్నారు. ప్రభుత్వ కొలువుల నిర్వహిస్తున్న ఉద్యోగులు అధికారులు ఉన్నత స్థాయి అధికారుల ప్రజాప్రతినిధులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారే అని గుర్తు చేశారు. ప్రభుత్వ విద్యాలయాలు కళాశాలలు ప్రపంచాన్ని పరిచయం చేసే గొప్ప విశ్వవిద్యాలయాలని అన్నారు. విద్యార్థులు తమ ఇళ్ళలో లేదా పాఠశాలకు వెళ్లే క్రమంలో ఏదైనా ఇబ్బందులు ఉంటే తమకు ఫోన్ చేసి తెలుపాలని తమ సమస్యను స్నేహపూర్వకంగా పరిష్కరిస్తామని ప్రజలకు పోలీసుల అండ ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. సామాజిక మాధ్యమాలకు ఆకర్షితులు కాకుండా టీవీ సీరియల్ సినిమాల మాయలో పడకుండా వార్తలు చూడాలని, పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని చుట్టూ ఉన్న సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి యశోద, ప్రధానోపాధ్యాయురాలు సునీత, తార తస్లీమ్, మందమర్రి తహశీల్దార్ సతీష్, ఎంపిడిఓ రాజేశ్వర్, సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పూడికను తీశారు కానీ ఎత్తడం మర్చిపోయారు

**వాంకిడి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ స్కూల్ వెనకాల ఉన్నటువంటి ఎస్సి కాలనీలో గత రోజుల క్రితం మురికి కాలువల్లోని పూడికను పారిశుధ్య సిబ్బంది తీసి అలాగే వదిలేశారు. నెల కావస్తున్నా అలాగే ఉన్నాయని స్థానికులు మండిపడుతున్నారు. చెత్త వర్షానికి తడిసి దుర్వాసన వస్తుందని, దోమలు పెరిగి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. పంచాయతీ కార్యదర్శ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను పాడు చేసుకోవద్దు

## పట్టణ ఎస్సై జి రాజశేఖర్



**రామకృష్ణాపూర్, జూన్ 23 (ప్రజాజ్యోతి):** యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను పాడు చేసుకోవద్దని పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ సూచించారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మత్తు పదార్థాలు వద్దు –ఆరోగ్యం, జీవితం ముద్దు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకార మవుతుందని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, క్రమ శిక్షణతో కూడిన చదువు వలన ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. ఎక్కడైనా ఎవరైనా గంజాయి, డ్రగ్స్ లాంటివి అమ్మినా, సేవించిన పోలీసులకి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జి రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ జి రాజు, ఏఎస్ఐ రజిత, హెడ్ కానిస్టేబుల్ సంఘ సత్తయ్య, జంగు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖీ

**ఆదిలాబాద్ బ్యూరో జూన్,23, (ప్రజా జ్యోతి):** వానాకాలం 2025కి సంబంధించి పంట సాగుకై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయ వంతంగా రైతులఖాతాలో జమ చేసిన సందర్భంగా మంగళవారం సాయంత్రం 6 గంటలకు ముఖ్యమంత్రి హైదరాబాద్ నుండి రైతులతో ము ఖా ముఖి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికా రులకు దిశానిర్దేశం చేశారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రైతు వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్ట ర్ పేర్కొన్నారు. ఇందుకు నోడల్ అధికారులు గా మండల స్థా యి అధికారులు నియమించి రైతు వేదికల వద్దకు ప్రజా ప్రతి నిధులు రైతులు చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్ర మానికి గాను జిల్లాలోని 49 రైతు నేస్తం రైత–ువేదికలలో జరుపబడును ఈ సందర్భంగా ప్రతి రైత–ువేదిక కు ఒక నోడల్ అధికారిని ని నియమించారు 300 మంది రైతులను తగ్గకుం డా పండగ వా తావరంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. అదేవిధంగా అందరూ ప్రజా ప్రతినిధులను ఇట్టి కార్యక్రమానికి ఆహ్వానిం చాలి అని నోడల్ అధికారులకి ఆదేశాలు జారీ చేశారు.

# హిమోపిలియా పై అవగాహన కార్యక్రమం




**రామకృష్ణాపూర్, జూన్ 23 (ప్రజాజ్యోతి):** హిమోపిలియా సొసైటీ పెద్దపల్లి ఇంటాస్ ఫౌండేషన్ సహకారంతో మంచిర్యాల నరసయ్య భవన్లో సోమవారం ఫ్యాక్టర్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ హాస్పిటల్ మంచిర్యాల జనరల్ మెడిసిన్ డాక్టర్ అభినవ్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ అభినవ్ హిమోపిలియా పై అవగాహన నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఇంటస్ ఫౌండేషన్ మద్దతుతో 58 మంది హిమోపీలియా రోగులకు ప్యాక్టర్–8 ఇంజక్షన్–116 వయాల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. 48 మంది లబ్ధిదారులకు ప్యాక్టర్ అస్సే టెస్ట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి హిమోఫీలియా సోసైటీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, అధ్యక్షుడు మురళి కృష్ణ, ఇంటస్ ఫౌండేషన్ కరుణాకర్, సుజాత, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**సిర్పూర్(టి) , జూన్ 23 (ప్రజాజ్యోతి):** వ్యవసాయ పనులు ముగించు కొని ఇంటికి వచ్చిన రైతు కన్నింటి పర్వతంమయ్యాడు. సిర్పూర్ టీ మండలం లోని పారిగాం గ్రామానికి చెందిన నరులే మురళీధర్ కు చెందిన వ్యవసాయ ఎద్దు సోమవారం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. మురళీధర్ ఇంటి వద్ద ఎద్దును కట్టేసి ఉంచిన సమయంలో ఒక్కసారిగా విద్యుత్ తీగ తెగి పడిపోవడం తో కళ్ళ ముందే మూగ జీవి మృత్యు వాత పడటం ఆ కుటుంబానికి తీరని నష్టం వాటిల్లింది. ఎద్దు ఖరీదు సుమారుగా యాభై వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని మోర పెట్టుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

**వాంకిడి, జూన్ 23 ( ప్రజా జ్యోతి):** ఈ రోజు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో గల చిన్న వాంకిడిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి అనంతరం భూమి పూజ చేసిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ. అనంతరం లబ్ధిదారులు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఏళ్ల కాలం రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మండొకర్ అనిల్ వాంకిడి మాజీ ఉప సర్పంచ్ సెల్వట్ కార్ పెంటు,కాంగ్రెస్ నాయకులు ఉప్రేదర్మ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు అరుణ. గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గృహ నిర్మాణ శాఖ ఏఈ నాగరాజు గ్రామ ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## క్లినికల్ ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకుల, ప్రవేట్ ల్యాబ్ టెక్నీషియన్‌ల సమావేశం

**కాగజ్ నగర్ రూరల్, జూన్ 23 (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా క్లినికల్ ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకుల, ప్రవేట్ ల్యాబ్ టెక్నీషియన్ ల సమావేశం 24 జూన్ 2025. మంగళవారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు మరియు అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు హాజరవుతు ప్రభుత్వ సూచనలు, సలహాలను వివరిస్తారు అని తెలిపారు అనంతరం ఈ యొక్క కార్యక్రమం కాగజ్ నగర్ పట్టణంలోని సాయి తేజ డిగ్రీ కళాశాలలో ఏర్పాట్లు చేశాము కావున ప్రతి ఒక్కరు పాల్గొని అధికారులు తెలియచేసే ముఖ్య సూచనలను తెలుసుకొవాలని వారు కోరారు.

## వాంకిడి కలాన్ ఎంపీపీ ఎస్ స్కూల్లో మొక్కలు నాటిన సీఐ సత్యనారాయణ



**వాంకిడి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** వాంకిడి కలన్ ఎంపిపి ఎస్ స్కూల్ మొక్కలు నాటే కార్యక్రమంలో వాంకిడి సీఐ సత్యనారాయణ పాల్గొని మొక్కలు నాటారు అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుదాం అని అన్నారు. యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటారు. స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయ న్నారు. కార్యక్రమం లో టేబుల్ బుక్స్ మరియు పేన్స్ పిల్లలకు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఓబీసీ సెల్ అధ్యక్షులు జాబోరే గణేష్, సీనియర్ నాయకులు సుధాకర్ , గుండన్నా, ఆర్యా సంఘం జిల్లా అధ్యక్షులు జైరాం , గణేష్, హెచ్ఎం ఉప్రే వినేష్ సార్, ముభినా భేగాం, శైలజ చైర్ పర్సన్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**బోథ్, జూన్ 23 (ప్రజాజ్యోతి):** బోథ్ మండలంలోని ఆదర్శ గురుకుల పాఠశాలలో సోమవారం బోథ్ పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు అక్రమ రవాణా నిర్మూలనలో యువత పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. అనంతరం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎస్సై ఎల్ ప్రవీణ్ చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ రేపటి భావి భారత భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే దాగి ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులుగా మీ తల్లిదండ్రులకు చుట్టుపక్కల నివసించే ప్రజలకు మత్తు పదార్థాల వల్ల ఎంతగా సమాజం నష్టపోతుందో చెప్పాలని సూచించారు. పట్టుదల తో చదువుతూ ప్రతిభావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నా

# పోలీస్ ప్రజా ఫిర్యాదుల విభాగానికి భారీ స్పందన

**ఫిర్యాదులపై సిబ్బంది తక్షణ మే స్పందించాలని ఆదేశం**

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ప్రజా ఫిర్యాదుల విభాగంలో 72 ఫిర్యాదుల స్వీకరణ**

**సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 23, (ప్రజా జ్యోతి):** ప్రతీ సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫి ర్యాదుల రోజును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్ర మానికి ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. ఈ సంద ర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా పోలీసు ముఖ్య అధికా రికి తెలియజేసి పరి ష్కరించా లని విన్నవించుకున్నారు. ము ఖ్యంగా జిల్లా నలుమూలల నుండి 72 మంది ఫిర్యాదు దా రులు జిల్లా ఎస్పీకి నేరుగా స మస్యలను విన్న వించుకున్నా రు. ముఖ్యంగా ప్రజా ఫిర్యాదులలో భూ సమస్యలు, చీటింగ్ కేసులు, ఫోర్జరీ కేసులు, భా ర్యాభర్తల తగాదాలు, ఇతర స మస్యలతో బాదితులు జిల్లా ఎస్పీని సంప్రదించారు.నేరుగా సంప్రదించలేని వారు వాట్సప్ ద్వారా 8712659973 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని తెలిపారు. ప్రజలు ఎ లాంటి మోసాలకు గురైన వెం టనే జిల్లా పోలీసు యంత్రాం గాన్ని సంప్రదించవచ్చని, జిల్లా పోలీసు తలుపులు 24 గంట లు తెరిచి ఉంటాయని తెలిపా రు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభా గం అధికారిని జైస్వాల్ కవిత, వామన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్టాప్ డయేరియాపై అవగాహన కల్పించాలి

- **16 నుండి జులై 31 వర కు అవగాహన కార్యక్రమాలు**
- **జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 3, (ప్రజాజ్యోతి):** స్టాప్ డయోరియా కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి అవగాహన కల్పిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. స్టాప్ డయేరియా' జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ పై సోమవారం కలెక్టరేట్ సమావే శ మందిరంలో సంబంధిత అధి కారులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టాప్ డయోరియా కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సి బ్బంది ప్రతి ఇంటిని సందర్శిం చి అవగాహన కల్పించాలని, ఈ నెల 16 నుంచి జూలై 31 వరకు స్టాప్ డయో రియా కార్యక్రమం జిల్లా అంతటా నిర్వ హిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఐదేళ్ల వయ స్సు ఉన్న పిల్లలను గుర్తించి ఈ కార్యక్ర మంపై అవగాహన కల్పించాలన్నారు. విరేచనాల సమస్యను పరిష్కరించడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో పిల్లలకు ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరికి రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ మాత్రలను వయస్సు ననుసరించి నిర్దేశించిన మోతాదు ప్రకారం అందజే యాలన్నారు. ఈ కార్యక్రమం వల్ల పిల్లల్లో వ్యాధి నిరో దకశక్తి పెరుగుతుందని తెలిపారు. అంతకు ముందు జిల్లా వైద్యాధికారి పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా వివరించారు. ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ లో మెడికల్ హెల్త్, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్లు, విద్య, ట్రైబల్, పంచాయితీరాజ్, పంచాయితి, సమాచార శాఖ, రూరల్ డెవలప్మెంట్, మున్సిపల్ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సోనా లి, జిల్లా అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా 5కే రన్

**రన్ ఫర్ హోప్ అనే నినాదంతో పరుగు**

**27న ఉదయం 6 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ప్రారంభం**

**మొదటి 10 మందికి సైకిల్స్, మొదటి వంద మందికి మెడ ల్స్,**

**పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందజేత**

**భారీ ఎత్తున ప్రజలు, యువత, విద్యార్థులు, పాల్గొనాలి**

**పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా కొనసాగనున్న పరుగు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 23, (ప్రజా జ్యోతి):** రన్ ఫర్ హోప్ అనే నినాదంతో మాదకద్రవ్యాలకు వ్యతి రేకంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాలలో ఈనెల 27 న ఉదయం 6 గంటలకు స్థానిక ఆదిలాబాద్ పట్టణంలోని ఆర్ అండ్ బి గె స్ట్ హౌస్ నుండి 5 కే రన్ ప్రా రంభమవుతుంది. దీనికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ ముఖ్యఅతిథిగా పాల్గొన ను న్నారు. మాదకద్రవ్యాలకు యువత వ్యతిరేకంగా పోరాడ డానికి జిల్లా పోలీసులతో చే తులు కలిపి ఆరోగ్యకరమైన, బలమైన సమాజం కోసం అ డుగు వేయాలనే లక్ష్యంతో ఈ 5కె రన్ నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ముఖ్యం గా యువత తన శక్తిని చెడు వ్యసనాల బారిన పడకుండా మంచి మార్గంలో పయనించ డానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పా ల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుంద ని తెలిపారు. విజేతలుగా నిలి చిన మొదటి పదిమందికి సైకి ళ్లను అందజేయడం జరుగు తున్నాయి, మొదటి వందమం దికి మెడల్స్ ను అందించడం జరుగుతుందని తెలిపారు. పాల్గొనదలసిన యువత, ప్రజలు https://forms.gle/UR2iPE6PYP9AkdoA ఈ లింకు ద్వారా తమ రిజిస్ట్రేషన్ చేసు కోవాలని తెలిపారు. మా దక ద్రవ్యాలు కలను దూరం చేస్తాయి. కలలను జీవితంగా మా ర్చుకోవడానికి పరిగెత్తుదాం. అంటూ ఆదిలాబాద్ జిల్లా పో లీసుల ఆధ్వర్యంలో నిర్వహిం చే ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపు ని చ్చారు.

# కోట్లు విలువచేసే సైబర్ నేరం భగ్నం

- అంతః ర్రాష్ట్ర ఘరానా సైబర్ నేరగాళ్లలోని ఇద్దరు ముఠా సభ్యుల అరెస్ట్
- వర్క్ ఫ్రం హెూం అంటూ అమా యకులకు బురిడీ కొట్టిస్తున్న సైబర్ నేరగాళ్లు
- ప్రతి నెల 900 మందికి సైబర్ నేరం
- దేశీయంగా, అంతర్జాతీయంగా ఉన్న ప్రధాన నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక చర్యలు
- 250 మంది గ్రూప్ సభ్యుల బాధితులతో నేరానికి పాల్ప డుతున్న ముఠా
- ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి నిందితులను మధ్యప్రదేశ్‌లో పట్టుకున్న జిల్లా పోలీసులు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్






**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 23, (ప్రజాజ్యోతి):** అంతే: రాష్ట్ర ఘరాణ సైబర్ నేర గాళ్లలోని ఇద్దరు మూఠా సభ్యులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ తెలిపారు. కోట్ల రూపాయల విలువ చేసే సైబర్ నేరం ను భగ్నం చేసినట్లు ఆయన పే ర్కొన్నారు. వర్క్ ఫ్రం హెూం అంటూ అమాయకులకు ఈ సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టి స్తారని, ప్రతినెల 900 మందికి సైబర్ నేరం ప్రయత్నాలు చేస్తా రని, దేశీయంగా, అంత ర్జాతీ యంగా ఉన్న ఈ ప్రధాన నింది తులను పట్టుకోడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. 250 మంది గ్రూ పు సభ్యుల బాధితులతో నేరా నికి పాల్పడుతున్న ఈ మూట ను ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి నిందితులను మధ్యప్రదేశ్ లో జిల్లా పోలీసులు పట్టుకున్న ట్లు ఆయన చెప్పారు. రోజుకు 2నుండి ఎనిమిది వేల రూపా యల సంపాదన అంటూ మో సం చేస్తారని, మధ్యప్రదేశ్ రా ష్ట్రం టేకం ఘర్ జిల్లా నుండి ఇద్దరు నిందితులు వాట్సాప్ ద్వారా టెలిగ్రామ్ ద్వారా మో సాలు చేస్తారని, హాయ్ నా పే రు టీనా అంటూ వాట్సాప్ లో పరిచయం అయి టెలిగ్రామ్ లో ఎనిందితులు మోసాలు చేస్తా రని, సైబర్ నేరానికి గురైన వెం టనే 1930 కి సంప్రదించాలని ఆయన తెలిపారు. సైబర్ నేరా నికి అప్రమత్తతే సరైన అస్త్రం అని ఎస్పీ మహాజన్ వివరించారు. ఈ సైబర్ నేరగాల్ల నుండి నా లుగు మొబైల్ ఫోన్ లు, ఒక లాప్ టాప్, 3 బ్యాంకు పాస్ బుక్స్ లు, కీబోర్డ్, మానిటర్, పాన్ కార్డు స్వాదీనం చేసుకు న్నట్లు ఎస్పీ అఖిల్ మహా జన్ వివరించారు.

ప్రతిరోజు కోట్లలో సైబర్ నేరా లు చేస్తూ డబ్బులు దండుకుం టున్న, సైబర్ నేరాలకు పాల్ప డుతున్న కొందరు నిందితుల ను పట్టుకోవడానికి జిల్లా పోలీ స్ యంత్రాంగం ఒక అడుగు ముందుకు వేసి మధ్యప్రదేశ్ లో ఇద్దరు నిందితులను ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి పట్టు కో వడం జరిగిందని సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఐపి ఎస్ వెల్లడించారు. ప్రతిరోజు 70 మంది బాధితులకు మెసేజ్ రూపంలో చాటింగ్ లు, నెల రోజులలో 900 మందికి డబ్బు పంపించి వారి వలల్లో దించే ప్ర యత్నం చేస్తూ, మీరు ఏర్పా టు చేసిన గ్రూప్ లో జాతీయం గా 250 మంది బాధితులు ఉ న్నట్లు గుర్తింపు, ప్రతిరోజు లక్ష ల్లో మోసపోతున్న జనం, జాతీ యంగా, అంతర్జాతీయంగా ఉ న్న నింధితులను పట్టుకోవడా నికి జిల్లా తరఫున ప్రత్యేక చ ర్యలు చేపడుతున్నట్టు జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ప్రధానంగా ఈరోజు పట్టుకున్న ఈ ఇద్దరు (ఎ1, ఎ 2) నిందితులు మధ్యప్రదేశ్ రా ష్ట్రం, తికమ్‌గఢ్ జిల్లా కు సం బంధించిన నిందితులను కమి షన్ ఏజెంట్లుగా వాడుకుంటూ సైబర్ నేరాలకు పాల్పడుతూ ఉంటారని, అమాయకులను వాట్సాప్ ద్వారా వర్క్ ఫ్రం హెూం, తక్కువ డబ్బులతో, త క్కువ సమయంలో, ఎక్కువ లాభం సంపాదించవచ్చు అం టూ మోసం చేస్తూ సైబర్ నేరా లకు పాల్పడుతున్నారని ఆది లాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో వివరాలను వెల్ల డించారు. ఈనెల 14న బాధి తుడు ఫిర్యాదు చేసిన ఫిర్యా దు ఆధారంగా టెలిగ్రామ్ లో వాట్సాప్ ద్వారా బాధితుడు రూ 5,03,000/- పోగొట్టుకు న్నట్లు 1930 కు ఫిర్యాదు చే యగా, రూరల్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఈ కేసును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా సిబ్బం దిని ఏర్పాటు చేసి నిందితు లను పట్టుకోవడంలో విజయ వంతమైనారని అన్నారు. ఘ రానా మోసాలకు పాల్పడుతు న్న సైబర్ నేరగాళ్లకు కమిషన్ ఏజెంట్లుగా పనిచేస్తున్న ఈ ఇ రువురు సైబర్ నేరగాళ్లు చేసే విధానం హాయ్ నా పేరు టీనా అంటూ వాట్సాప్ ద్వారా అ మాయకులకు మెసేజ్ చేస్తూ, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు, ఇంట్లోనే ఉంటూ రోజుకు 200 0 నుండి 8000 వరకు సంపా దించవచ్చని నమ్మబలుకుతూ, టాస్కులను కేటాయించడం వ ల్ల, టాస్కులను పూర్తి చేసిన త ర్వాత మొదటిసారి 150 రూ పాయల నుండి 450 రూపా యలను బాధితులకు పంపి, వారిని టెలిగ్రామ్ ద్వారా ఎక్కు వ డబ్బులను సంపాదించవ చ్చు అని మోసం చేసి. టెలి గ్రామ్ లో ఎక్కువ డబ్బులను ఆశ చూపి, బాధితుడికి ఒక సైబర్ అకౌంట్లో వారు చేసిన టాస్కులకు సంబంధించిన డబ్బును చూపిస్తూ వాటిని తీసుకోవాలంటే మరింత డ బ్బు జమ చేయాలంటూ విడ తలవారీగా బాధితుడు వద్ద నుండి రూ 5,03,000/- వసూ లు చేసి, మోసం చేసిన సంఘ టనను జిల్లా ఎస్పీ వివరాలను వెల్లడించారు. ప్రధాన సూత్రధా రులైన మిగిలిన ముఠా సభ్య లను అరెస్టు చేయడానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి త్వరలోనే అరెస్టు చేయ డం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగ య-ువత సైబర్ నేరగాళ్లు చేయమన్న ప నులు, టాస్కులను చేస్తూ త క్కువ సమయంలో ఎక్కువ డ బ్బులను ఆశించడం వల్ల ఉన్న డబ్బులను కోల్పోవడం జరు గుతుందని వారి వల్ల అప్రమ త్తంగా ఉండాలని సూచించా రు. ముఖ్యంగా ప్రస్తుత సమా జంలో సైబర్ నేరగాళ్ల పాత్ర పె రిగిపోతున్న సందర్భంలో ప్రజ లు అప్రమత్తతతో ఉండటం శ్రే య-స్కరమని తెలిపారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 కు సంప్రదించాలని లేదా దగ్గర లో ఉన్న పోలీస్ స్టేషన్ కు సం ప్రదించాలని తెలిపారు. డబ్బు లను పోగొట్టుకున్నట్లయితే వెంటనే గోల్డెన్ హవర్ ఒక గం టలోపు సంప్రదించినట్లయితే పూర్తి డబ్బులను తిరిగి రాబట్టే అవకాశం ఎక్కువగా ఉన్నదని తెలిపారు. వాట్సాప్ ద్వారా టెలిగ్రామ్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించ వచ్చు అనే ప్రకటనల ద్వారా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వాటిని తిరస్కరించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వెబ్సైట్ల నందు, తెలియని అప్లికేషన్లను మొబైల్ ఫోన్లలో వినియోగించకుండా ఉండటం శ్రేయస్కరమని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సోషల్ మీడియా ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్, వర్క్ ఫ్రం హెూం ఫ్రాడ్, ఏపీకి ఫైల్స్ లాంటివి చలామణిలో ఉన్నట్టు వాటి వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్సై వి విష్ణువర్ధన్, నవనీత్, సంజీవ్, మండల్ సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

*ప్రజావాణి లో 215 దరఖాస్తు లు*
*ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త*



ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 23, (ప్రజాజ్యోతి): గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి త్వరిత గతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజె క్ట్ అధికారి ఖుష్బు గుప్తా అధి కారులను ఆదేశించారు. సోమ వారం ఉట్నూర్ ఐటీడీఏ కా ర్యాలయ ఛాంబర్ లో నిర్వ హించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీక రించారు. తిర్యాణి మండలం ఎర్రబండ గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామానికి పాఠశాల మంజూరు కొరకు, గాదిగూడ మండలం చిత్తగూ డ గ్రామానికి చెందిన గ్రామస్థ లు తమ గ్రామానికి అంగన్వా డీ టీచర్ ను నియమించాలని, ఉట్నూర్ మండలం సోనాపూ ర్ గ్రామానికి చెందిన బాపూరా వు తనకు రైతు భరోసా మం జూరు చేయాలని కోరారు. పింఛన్,ఇందిరమ్మ ఇండ్లు, రై తు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసా య, రెవెన్యూ శాఖలకు సంబం ధించిన సమస్యలు పరిష్కరిం చాలని ప్రజలు దరఖాస్తులు స మర్పించారు. సమస్యల పరి ష్కారా నికి వెంటనే చర్యలు తీ సుకోవాలని పివో సంబం ధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపి ఓ (పీవీటిజీ) మెస్రం మనోహర్, డి డి అంబాజీరావు, పి ఏచ్ ఓ సందీప్ కుమార్, ఏ డి ఎం, ఏచ్ ఓ కుడిమేత మనోహర్, ఏఓ దామోదర స్వామి మనో హర్, మేనేజర్ శ్యామల, డిపిఓ ప్రవీణ్, జేడీఎం నాగభూషణం, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి కృషి

*ఎమ్మెల్యే పాయల శంకర్*



**ఆదిలాబాద్ బ్యూరో, (ప్రజా జ్యోతి):** జిల్లాలో క్రీడల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ ఇంద్ర ప్రియదర్శిని స్టేడియం నుండి నిర్వహించిన ఒలంపిక్ డే రన్ ను ట్రైని కలెక్టర్ సలోని తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించా రు. ముందుగా క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతరం విద్యార్థులతో కలిసి రన్ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కలిసి క్రీడారంగానికి ఖేలో ఇండియా ద్వారా మరిన్ని నిధులు తీ సుకరావడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా క్రీడా కారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అంత కుముందు వివిధ పోటీల్లో ప్రతి భ కనబరిచిన క్రీడాకారులకు సత్కరించి అభినందనలు తెలి పారు. గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, డీవైఎస్‌వో శ్రీనివాస్, ఒలింపిక్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర పాల్ ఉన్నారు.